# భారత రాజ్యాంగం- అవలోకనం

1. రాజ్యాంగం అంటే?

జ: **ప్రజలకు ప్రభుత్వానికి మధ్య సంబంధాన్ని వివరించే మౌలిక శాసనం.**

2. రాజ్యాంగం, వాటి రకాల గురించి తొలుత అధ్యయనం చేసినవారు? **జ: అరిస్టాటిల్**

3. జీవించే హక్కును ఎక్కడి నుంచి గ్రహించారు? **జ: జపాన్**

4. భారతదేశానికి ప్రత్యేక రాజ్యాంగం కావాలని మొదట డిమాండ్ చేసింది?

జ: **ఎం.ఎన్ రాయ్**

5. భారత్‌కు ప్రత్యేక రాజ్యాంగం కావాలని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు తీర్మానించింది?

జ: **1937 ఫైజాపూర్ సమావేశంలో**

6. మన దేశానికి సంబంధించి మొదటి లిఖిత చట్టం? **జ: 1773 రెగ్యులేటింగ్ చట్టం**

7. 1774లో కలకత్తాలో ఏర్పాటు చేసిన సుప్రీం కోర్టుకు తొలిప్రధాన న్యాయమూర్తి?

జ: **హెలిజా హంపే**

8. ఏ చట్టం ద్వారా భారతదేశంలో విద్యాభి వృద్ధికి బడ్జెట్‌లో తొలిసారి రూ.లక్ష కేటా యించారు?

జ: **1813 చార్టర్ చట్టం**

9. బెంగాల్ గవర్నర్ జనరల్‌ను ఇండియన్ గవర్నర్ జనరల్‌గా మార్చిన చట్టం?

జ: **1833 చార్టర్ చట్టం**

10. ఏ చట్టం ద్వారా మొదటి 'లా' కమిషన్ ఏర్పాటు చేశారు? దీని అధ్యక్షుడు ఎవరు?

జ: **1833 చార్టర్ చట్టం, అధ్యక్షుడు లార్డ్‌మెకాలే**

11. సివిల్ సర్వీస్ నియామకాల్లో బహిరంగ పోటీ పరీక్షలు ఏ చట్టం ద్వారా ప్రవేశ పెట్టారు?

జ: **1853 చార్టర్ చట్టం**

12. ఏ చట్టం ద్వారా భారత వ్యవహారాల కార్యదర్శి పదవిని ఏర్పాటు చేశారు?

జ: **1858 కౌన్సిల్ చట్టం**

13. వైస్రాయ్‌కి ఆర్డినెన్స్‌లు జారీ చేసే అధికారాన్ని ఏ చట్టం ద్వారా కల్పించారు?

జ: **1861 కౌన్సిల్ చట్టం**

14. ఏ చట్టం ద్వారా ముస్లింలకు ప్రత్యేక నియోజక వర్గాలు కేటాయించారు?

జ: **1909 మింటో మార్లే సంస్కరణల చట్టం**

15. ప్రత్యేక నియోజకవర్గాల పితామహుడు ఎవరు? **జ: లార్డ్ మింటో**

16. గవర్నర్ కార్యనిర్వాహక మండలిలోకి ప్రవేశం పొందిన తొలి భారతీయుడు?

జ: **సత్యేంద్రప్రసాద్ సిన్హా**

17. రాష్ట్రాల్లో ద్వంద్వ పాలన విధానం ప్రవేశపెట్టిన సంస్కరణల చట్టం?
**జ: 1919 మాంటేంగ్-ఛేమ్స్‌ఫర్డ్**
18. కేంద్రంలో ద్విసభ విధానం ప్రవేశపెట్టిన చట్టం?
**జ: 1919 మాంటేంగ్-ఛేమ్స్‌ఫర్డ్ చట్టం**
19. 1919 చట్టం ద్వారా ఎవరికి ప్రత్యేక నియోజక వర్గాలను కేటాయించారు?
**జ: సిక్కులు, క్రైస్తవులు, ఆంగ్లో-ఇండియన్లకు**
20. విచక్షణపూరిత ఓటు హక్కు కల్పించిన చట్టం?
**జ: 1919 మాంటేంగ్-ఛేమ్స్‌ఫర్డ్ చట్టం**
21. కేంద్ర బడ్జెట్ నుంచి రాష్ట్ర బడ్జెట్‌ను ఏ చట్టం ద్వారా వేరు చేశారు?
**జ: 1919 చట్టం**
22. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆడిటింగ్ నిర్వ హణకు ఆడిటింగ్ వ్యవస్థను ఏ చట్టం ద్వారా ప్రవేశపెట్టారు? **జ: 1919 చట్టం**
23. ఉద్యోగాల భర్తీ కోసం సర్వీస్ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు? **జ: 1919**
24. పాక్షిక బాధ్యతాయుత ప్రభుత్వాన్ని ప్రవేశ పెట్టిన చట్టం? **జ: 1919 చట్టం**
25. దేని పరిశీలనకు 1927లో సైమన్ కమిషన్ నియమించారు?
**జ: 1919 చట్టం అమలు తీరు**
26. తొలిసారిగా భారతదేశంలో సమాఖ్య ప్రభుత్వాన్ని ప్రతిపాదించింది?
**జ: సైమన్ కమిషన్**
27. 1928లో రాజ్యాంగ రూపకల్పనకు కాంగ్రెస్ పార్టీ నియమించిన ఉపసంఘా నికి అధ్యక్షుడు? **జ: మోతీలాల్‌నెహ్రూ**
28. తొలిసారి 19 ప్రాథమిక హక్కులను ఎక్కడ ప్రతిపాదించారు?
**జ: 1928 నెహ్రూ నివేదికలో**
29. కమ్యూనల్ అవార్డును ప్రకటించిన బ్రిటిష్ ప్రధాని? **జ: రామ్‌సే మెక్‌డోనాల్డ్**
30. 1935 భారత ప్రభుత్వ చట్టంలో ఎన్ని అంశాలు ఉన్నాయి?
**జ: 321 ప్రకరణలు, 10 షెడ్యూళ్లు, 14 భాగాలు**
31. 1935 చట్టం ద్వారా వివిధ జాబితాల్లో చేర్చిన అంశాలెన్ని?
**జ: కేంద్ర జాబితాలో 59, రాష్ట్ర జాబితాలో 54 , ఉమ్మడి జాబితాలో 36 అంశాలు**
32. ప్రస్తుతం అవశిష్ట అధికారాలు కేంద్రానికి ఉంటే 1935 చట్టం ద్వారా ఎవరికి ఇచ్చారు?
**జ: వైస్రాయికి**
33. ఏ చట్టం ద్వారా కేంద్రంలో ద్వంద్వ పాలన ప్రవేశపెట్టారు? **జ: 1935 చట్టం**
34. 1935 చట్టం రూపొందించే నాటికి మొత్తం రాష్ట్రాల సంఖ్య? **జ: 11 రాష్ట్రాలు**

35. 1935 చట్టం ద్వారా ఎవరికి ప్రత్యేక నియోజక వర్గాలను కేటాయించారు?

**జ: షెడ్యూల్ కులాలు, మహిళలకు**

36. ఏ చట్టం ద్వారా ఇండియా నుంచి బర్మాను వేరు చేశారు? **జ: 1935 చట్టం**

37. మన దేశంలో విత్త విధానం, రిజర్వ్‌బ్యాంక్ స్థాపనకు దోహదం చేసిన చట్టం?

**జ: 1935**

38. 1935 చట్టం జిరాక్స్ (xerox) కాపీగా భారత రాజ్యాంగాన్ని వర్ణించినవారు?

**జ: ప్రొ. కె.టి. షా**

39. రాజ్యాంగ పరిషత్ అనే పదాన్ని బ్రిటిషర్లు తొలుత ఎక్కడ ఉపయోగించారు?

**జ: 1940 ఆగస్టు ప్రతిపాదనలు**

40. క్రిప్స్ ప్రతిపాదనలు ''దివాలా తీస్తున్న బ్యాంకు మీద ముందస్తు తేదీని వేసిన చెక్కు'' వంటిదని విమర్శించినవారు?

**జ: మహాత్మాగాంధీ**

41. కేబినెట్ మిషన్ ప్లాన్‌కు ఛైర్మన్?

**జ: సర్ పెథిక్ లారెన్స్**

42. నెహ్రూ నాయకత్వంలో తాత్కాలిక ప్రభు త్వం ఎప్పుడు ఏర్పాటైంది?

**జ: 2 సెప్టెంబర్ 1946**

43. ఏ ప్రణాళిక ప్రతిపాదన మేరకు ఇండియా భారత్-పాకిస్తాన్‌లుగా విడిపోయింది?

**జ: మౌంట్ బాటన్ ప్రణాళిక**

44. బ్రిటిష్ మహారాణి భారత స్వతంత్ర చట్టాన్ని ఎప్పుడు ఆమోదించారు?

**జ: 18 జూలై, 1947**

45. రాజ్యాంగ పరిషత్‌కు స్వదేశీ సంస్థానాల నుంచి నియమితులైనవారి సంఖ్య? **జ: 93**

46. రాజ్యాంగ పరిషత్‌కు ఎన్నికైన ఆంధ్రులు?

**జ: టంగుటూరి ప్రకాశం, నీలం సంజీవరెడ్డి, ఎన్.జి.రంగా, దుర్గాబాయి దేశ్‌ముఖ్, కళా వెంకట్రావు, కల్లూరి సుబ్బారావు, మోటా రు కృష్ణారావు, సి. దానయ్య**

47. 9 డిసెంబర్ 1946న నిర్వహించిన రాజ్యాంగ పరిషత్ మొదటి సమావేశానికి హాజరైన సభ్యుల సంఖ్య? **జ: 211**

48. రాజ్యాంగపరిషత్ ఉపాధ్యక్షులుగా ఎన్నికై న వారు?

**జ: హెచ్.సి.ముఖర్జీ, కృష్ణమాచారి**

49. నెహ్రూ ప్రవేశపెట్టిన లక్ష్యాలు, ఆశయాల తీర్మానాన్ని భారతీయుల రాజకీయ చక్ర మని వర్ణించినవారు? **జ:కె.ఎం.మున్షీ**

50. రాజ్యాంగ రూపకల్పన ఎప్పుడు పూర్తి అయింది? **జ: 26 నవంబర్ 1949**

51. జాతీయ జెండాను రాజ్యాంగ పరిషత్ ఎప్పుడు ఆమోదించింది?

జ: **22 జూలై 1947**

52. భారత రాజ్యాంగాన్ని 'ఐరావతం'తో పోల్చినవారు? **జ: హెచ్.వి. కామత్**

53. భారత రాజ్యాంగాన్ని ''న్యాయవాదుల స్వర్గం''గా విమర్శించినవారు?

జ: **ఐవర్ జెన్నింగ్స్**

54. భారత రాజ్యాంగ పరిషత్‌ను హిందువుల సభగా పేర్కొన్నవారు? **జ: సైమన్**

55. భారత రాజ్యాంగాన్ని ''ఒక అతుకుల బొంత''గా విమర్శించినవారు?

జ: **ఐవర్ జెన్నింగ్స్**

56. 1947లో తాత్కాలిక ప్రభుత్వాన్ని నెహ్రూ ఎవరి సమక్షంలో ఏర్పాటు చేశారు?

జ: **లార్డ్ మౌంట్ బాటన్**

57. రాజ్యాంగ పరిషత్ శాసనసభగా పని చేసిన పుడు అధ్యక్షునిగా ఎవరు కొనసాగారు?

జ: **జి.వి. మౌలాంకర్**

SAKSHI